# గెలిపిస్తే ప్రతి కుటుంబానికి 'దళితబంధు'



ఎన్కతలలో బోనాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

మోమిన్‌పేట, నవంబర్ 25: బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళతబంధు వర్తింపజేస్తామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. శనివారం మండల పరిధిలో బాల్‌రెడ్డి గూడ, చీమలదరి, దేవరంపల్లి, చక్రంపల్లి, ఎన్కతల, టేకులపల్లి, మక్తతండా, మోమిన్ పేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ వారి వారెంటీ లేని ఆరు గ్యారెంటీలు మనకొద్దన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏమి అభివృద్ధి జరిగిందో ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కేవలం తొమ్మిది సంవత్సరాలలోనే తెలంగాణ అభివృద్ధి గ్రామాల్లో కండ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నదన్నారు. మారుమూల గ్రామాల్లో తాగు నీటి సౌకర్యం కల్పించడం ఏ నాయకుడితో కూడా సాధ్యం కాలేదన్నారు. కేవలం సీఎం కేసీఆర్‌తోనే అది సాధ్యమైందన్నారు. గాలిమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేస్తే తెలంగాణ అభివృద్ధికి నోచుకోదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు నర్సింహారెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు హరి శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



చీమలదరి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



టేకులపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల బైక్‌ర్యాలీ

## ఎమ్మెల్యే సతీమణి ప్రచారం..



వికారాబాద్, నవంబర్ 25 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి చేరువయ్యాయని, రాబోయే పథకాలతో ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత తెలిపారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి, వికారాబాద్ పట్టణంలో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఆమె వెంట ఎంపీపీ చంద్రకళకమాల్‌రెడ్డి, సర్పంచ్ కమాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్‌రెడ్డి మద్దతుగా ప్రచారం



పెద్దేముల్, నవంబర్ 25 : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం తాండూరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డికి మద్దతుగా గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు డమ్మీ ఈవీఎం మిషన్‌పై తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్‌ఎస్



గ్రామాల్లో ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు

తాండూరు, నవంబర్ 25: తాండూరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో తాండూరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లో గులాబీ సైన్యం విస్తృతంగా ప్రచారం చేసింది. మహిళా నేతలు గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి రోహిత్‌రెడ్డిని గెలిపించాలని బొట్టు పెట్టి ఓటు అడుగుతున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రజలకు వివరిస్తూ 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదిని మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధికి రూ.1672.49 కోట్లు, ప్రజా సంక్షేమ పథకాలకు రూ.1648.12 కోట్లు తెచ్చిన బీఆర్‌ఎస్ సర్కార్‌దేనన్నారు. అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే రోహిత్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.

**తాండూరు రూరల్:** తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డికి రోజు రోజుకూ మద్దతు పెరుగుతున్నది. తాండూరు మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు రోహిత్‌రెడ్డికి (కారు గుర్తుకు) ఓటేయాలంటూ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్ని వర్గాల నుంచి బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు లభిస్తున్నది. మండలంలోని

## తాండూరు నియోజకవర్గంలో కారు జోరు

చింతామణిపట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామం మొత్తం రోహిత్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం పక్కా అని బీఆర్‌ఎస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.




తాండూరు: ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రమోదిని



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆర్తిరెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు

## దళితులు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలి

వికారాబాద్, నవంబర్ 25 : వికారాబాద్ నియోజకవర్గంలో ఒకే విడుతలో దళిత బంధు పథకం అమలు చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం ఆహ్వానించదగ్గదని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు అశోక్ అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల మేరకు దళితుల అభివృద్ధికి పూనుకున్న సీఎం కేసీఆర్‌కు దళితులు అండగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గంలో 17,500 కుటుంబాలు ఉన్నాయని, దాదాపు 70 వేల మంది దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే ఆనంద్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి, శ్రావణ్‌కుమార్, అరుణ్‌ప్రసాద్, శేఖర్, విజయ్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌కే ముదిరాజ్‌ల మద్దతు

వికారాబాద్, నవంబర్ 25: అభివృద్ధి చేసే పార్టీలకే ముదిరాజ్ కుటుంబ సభ్యులు అండగా ఉంటారని వికారాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఆర్ శేఖర్ తెలిపారు. శనివారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను రాజకీయంగా విడదీసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకో వాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ పాండు, కౌన్సిలర్ గోపాల్, సర్పంచ్ వెంకటేశం, నాయకులు వేణు గోపాల్, మల్లేశం, సురేశ్, సుభాష్, రమేశ్ తదితరులు ఉన్నారు.

## 1953లో నిర్మించిన ధర్మశాల పునః ప్రారంభం

వికారాబాద్, నవంబర్ 25 : అనంత పద్మనాభస్వామి ఆలయ సమీపంలో 1953లో ధర్మశాలను కోర్వర్ బస్వారాజ్ జ్ఞాపకార్థంగా వీరప్ప కోర్వర్ నిర్మించారని వారి వారసుడు నాగేందర్ కోర్వర్ తెలిపారు. ఇది శిథిలావస్థకు చేరడంతో మరమ్మతులు చేసి శనివారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ దవాఖాన, దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం ధర్మశాల నిర్మించినట్లు తెలిపారు. ధర్మశాలను ప్రారంభించిన నాగేందర్ కోర్వర్‌ను పలువురు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కలీమొద్దీన్, విశ్వనాథ్, ఆనంద్, ఆదర్శ్, శ్రీకాంత్, రఫీ ఉన్నారు.